

2లో

## దలైవాల్ కు సంఘీభావ ప్రదర్శన

GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
Regd.No.100/20
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట
శనివారం 11, జనవరి, 2025
పేజీలు 3

# వైభవంగా ముక్కోటి ఏకాదశి



## దర్శనం తిలకించి తరించిన భక్తజనం



**-వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం**

**టీ మీడియా,జనవరి 10, భద్రాచలంబ్యూరో:** శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేదపండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తులతో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షించారు. వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి సతీమణి మాధురి రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక, ఇల్లందు, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ దంపతులు, ఎఎస్పీ విక్రాంత్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్. దేవస్థానం ఈ ఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు.

గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చ కులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వే చాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు.

మిగతా 3లో




# ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం

## కొత్తగూడెంలోని పలు ప్రాంతాలలో పర్యటన



**మారనున్న జిల్లా రూపురేఖలు**

**-మంత్రితుమ్మల వెల్లడి**

**టీ మీడియా, జనవరి 10, కొత్తగూడెం** :లో విమానాశ్రయం ఏర్పాటు తధ్యమని, ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ గౌరవ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు గారిని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధిలోని

మిగతా 3లో






# యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్

**టి మీడియా, జనవరి 10, కొత్తగూడెం:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా యువతకి యూత్ డిక్లరేషన్ పేరుతో 5 హామీలను ఇవ్వడం జరిగిందనీ వాటిని అమలు చేయాలి అని డీ వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కీ బాలరాజు, కాలంగి హరిక్రిష్ణ డిమాండ్ చేశారు స్థానిక కొత్తగూడెం పట్టణ లో ఉన్న లైబ్రరీ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ,జాబ్ క్యాలెండర్ ద్వారా నియమకాలు చేపడతామని, నిరుద్యోగ భృతి 4000 రూ,,లు ఇస్తామని,యూత్ కమిషన్ ఏర్పాటు చెస్తామని చెప్పింది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినది.కానీ ఇప్పటి వరకు యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయలేదు. జాబ్ క్యాలెండర్ ప్రకటించారే తప్ప దాని ప్రకారం అమలు చేయడం లేదు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచాలనే ప్రతిపాదన చేస్తుంది.దీంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతది.గత 10 ఏండ్ల నుండి నిరుద్యోగ యువత ఉద్యోగాలకై ప్రీపేర్ అవుతున్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి వీరభద్రం , జిల్లా నాయకు ఉగం కోటేశ్వరరావు , సుమన్, శ్రవణ్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు .



# దలైవాల్ కు సంఘీభావ ప్రదర్శన

**టీ మీడియా, జనవరి 10 , వైరా:**
వ్యవసాయ రంగం లో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కారం చేయాలి అని,రైతులు పండించిన పంటలు కు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబ్ హర్యానా సరిహద్దులో ఖనేరీ లో 46 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జిత్ సింగ్ దలైవాల్ కు మద్దతుగా గురువారం వైరా లో రైతులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలం గా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభం లో ఉన్నారు అని అన్నారు. గతంలో ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదు అన్నారు . మరోవైపు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం అమలు చేయాలని ప్రయత్నం చేయడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు నేత జగ్జిత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు,కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, దొడ్డపనేని కృష్ణార్జున్ రావు,సంక్రాంతి నర్సయ్య, కురుగుంట్ల శ్రీనివాసరావు,సంక్రాంతి పురుషోత్తం, మచ్చా కృష్ణ మూర్తి, రుద్రాక్షల నరసింహాచారి, పారుపల్లి శ్రీనాథ్,వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ,పాసుంగలపాటి చలపతిరావు, మాడపాటి మల్లిఖార్జున్, వేల్పుల రాములు,కొంగర సుధాకర్, పాషా,చిత్తారు లక్ష్మణ్, నూకల వెంకటేశ్వరరావు,దేవభక్తిని వెంకటేశ్వరరావు,దొసపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు సిపిఎం వినతిపత్రం



**టి మీడియా. జనవరి10,ఖమ్మం :** వైరా రోడ్డులోని పెట్రోల్ బంకు వెనక ప్రాంతంలో ప్రముఖ కార్పొరేటర్ నిర్మిస్తున్న బిల్డింగ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కమిషన్ కు వినతిపత్రం సమర్పించారు .ఈ సందర్భంగా పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ మాట్లాడుతూ వైరా రోడ్, మరియు బైపాస్ రోడ్ లో ఇష్టారాజ్యంగా ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా, కార్పొరేషన్ పూర్తి స్తాయి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పార్టీ ఆధ్వర్యంలో గతంలో చాలా అక్రమ బిల్డింగ్ కట్టడాలపై వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు చోద్యం చూస్తున్నారు అని ఆరోపించారు. తాజాగా మీడియాలో వైరా రోడ్ బాబురావు పెట్రోల్ బంక్ వెనుక ప్రాంతంలో కట్టిన బిల్డింగ్ పై అనేక కథనాలు వచ్చాయి అని, ప్రధానంగా ఈ బిల్డింగుకు ఫైర్ సేఫ్టీ అనుమతులు లేవని, అనుమతి లేకుండా ఎక్కువ అంతస్తులు కడుతున్నారు అని , జనరేటర్ లు రోడ్ పైకి వచ్చాయని, కార్పొరేషన్ నిబంధనలు పాటించకుండా ఈ బిల్డింగ్ నిర్మాణం కొనసాగింది అని వచ్చిన వార్తలపై కమిషనర్ విచారణ జరిపించి ఒకవేళ అక్రమ నిర్మాణం అని తేలితే ఆ బిల్డింగ్ ను కూల్చాలని డిమాండ్ చేశారు. సరియైన ఫైర్ అనుమతులు లేకుండా వుంటే ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడే అవకాశం రాకుండా చూడాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇదే కార్పొరేటర్ వైరా రోడ్ లోనూ, మమతా రోడ్ లోను నిబంధనలు బేఖాతర్ చేస్తూ అక్రమ నిర్మాణాలు కొనసాగించారు అని ప్రచారంలో వుంది అని ఆరోపించారు.అధికారులు వెంటనే వీటి అన్నింటిపై అధికారులు స్పందించి వెంటనే విచారణ జరిపించాలి అని లేని యెడల ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె వెంకన్న బాబు, భద్రం, పి నాగేశ్వరరావు, ఉపేంద్ర, నరసింహారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# గ్రామ ప్రజలకు ఇబ్బందిగా ఉన్న రాళ్ల రోడ్డు

**టీ మీడియా, జనవరి 10, అశ్వరావుపేట:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మారెప్పగూడెం పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి జలవాగు గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు పర్యటించారు,నాయకులు తంబళ్ల రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్నప్పుడు మెటల్ రోడ్డు పోసారని చాలా కాలం అవుతున్నది దానిని అధికారులు గాలికి వదిలేశారనీ,ఇప్పటివరకు ఆ రోడ్డును పట్టించుకున్న వారు లేరు రోడ్డు మొత్తం రాళ్ళు తెలి వాహనదారులకు గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉన్నది,కొత్త ప్రభుత్వం ఏర్పడితే రోడ్లు వస్తాయని ఆశతో బతుకుతున్న ఆదివాసీలకు ఇంకా అది కల గానే మిగిలి ఉన్నదనీ,ఇరు రాష్ట్రాల ప్రజల రాకపోకలకు ఈ దారి ప్రధానమైనది,దారి సరిగా లేకపోవడం వల్ల వృద్ధులకు, పేషంట్లకు,బడికి వెళ్ళే బడి పిల్లలకు,రైతులకు బాగా ఇబ్బందిగా మారిందని,కావున స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులు చొరవ తీసుకొని రోడ్డు ఏర్పాటు చేయాలని తుడుం దెబ్బ నాయకులు కోరారు,ఈ కార్యక్రమంలో బండారు సూర్యనారాయణ, వాసం పోలయ్య,కాంతారావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ లో సంక్రాంతి సంబురాలు

### అలరించిన చిన్నారుల వేషాధారణ

**టీ మీడియా,జనవరి10,సింగరేణి(కారేపల్లి):**




కారేపల్లిలోని బ్రిలియంట్ స్కూల్ లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను సందడిగా నిర్వహించారు. రంగోళివేసి గొబ్బెమ్మలు పెట్టి, బోగిమంటలు వేసి చిన్నారులు, ఉపాధ్యాయులు ఆట పాటలతో అలరించారు. చిన్నారులు హరిదాసు, రైతు, జవాన్, భారతమాత వేషాధారణతో అలరించారు. విద్యార్థులకు డ్యాన్స్, ఫ్యాన్సీ డ్రెస్, రంగోలి, పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ పల్లె సంస్కృతి ,సంప్రదాయాలకు నిలువుటద్దం సంక్రాంతి పండుగ అని అన్నారు. విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలు పాటించాలని కోరారు. పల్లె సంస్కృతిలో శ్రమైక్య జీవనం క్రమశిక్షణ ఉందన్నారు. ఏరంగంలోనైనా కష్టపడితేనే ఉన్నత శిఖరాలకు ఎదగొచ్చన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా బ్రిలియంట్స్ స్కూల్లో విద్యార్థులకు విద్యతో పాటు వారి నైపుణ్యాలను మెరుగుపరచటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.




# ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు.

**టీ మీడియా,జనవరి 10, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోపాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శు క్రవారం విశ్వ హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకి కళాశాల హిందీ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ టి. అరుణకుమారి, హిందీ అధ్యాపకులు షెహనాజ్ ఖాన్ అధ్యక్షత వహించగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి .పద్మ మాట్లాడుతూ,హిందీ భాష గొప్పతనం జాతీయ భాషగా గుర్తింపు ప్రపంచవ్యాప్తంగా హిందీ భాషాభివృద్ధిని గురించి వర్ణించారు.హిందీ విభాగం హిందీ భాష ప్రాముఖ్యత హిందీ భాష నేర్చుకోవడం వల్ల కలిగే ఉద్యోగ అవకాశాలను సవివరంగా తెలియజేశారు. అనంతరం పలువురు విద్యార్థులు హిందీ ఆవశ్యకత మరియు విశ్వభాషగా హిందీ రూపాంతరం చెందిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనూష,పార్వతి హిందీ దేశభక్తి గీతానికి నృత్యం చెయ్యగా ఈ సదస్సులో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సులో డి.రమేష్, డాక్టర్ కొండలరావు,డాక్టర్ స్వరూప రాణి,పారెల్లి శ్రీనివాస్,రాంబాబు,డాక్టర్ శ్రీదేవి,దీపిక,విమల,లీల సౌమ్య,కావ్య,పర్వీన్,రమేష్ , శ్రీనివాస్,పవన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకలు

**టీ మీడియా,జనవరి 10, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లో కొలువై ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది . ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయం దగ్గర బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం.ఉదయం నుంచే దర్శనానికి అనుమతినిచ్చారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నారు. స్వామి వారికి గరుడ సేవోత్సవం, తిరువీధి సేవ ఊరేగించారు.ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది మేనేజర్ పి వి రమణ తదితరులు పాల్గొన్నారు.



